చిన్నదూగాం మాజీ సర్పంచ్ పీస శ్రీను మృతి

మంత్రి అచ్చం నాయుడు పరామర్శ

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండలం చిన్నదూగంసర్పంచ్ పీస శ్రీనివాసరావు మరణంపై పలువురు టిడిపి నేతలు సంతాప వ్యక్తపరిచారు. ఆదివారం ఉదయం ఆయన మరణ వార్త విన్న వెంటనే స్థానిక ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి తన భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు చిన్నదూగాం గ్రామానికి వెళ్లి శీను భౌతిక కాయం కి పుష్ప గుచ్ఛాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మంత్రి అచ్చం నాయుడు మాట్లాడుతూ తాను మా అన్నయ్య దివంగత ఎర్రన్నాయుడు నుండి మా కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి నాటి నుండి నేటి వరకు కట్టుబడి ఉన్న మహా వ్యక్తులని అటువంటి వ్యక్తి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని నష్టమని అచ్చం నాయుడు అన్నారు. ఆయనతోపాటు కింజరాపు ప్రసాద్ రావు పలువురు సర్పంచులు అభిమానులు పాల్గొన్నారు.

కూర'గాయలు'తో విలవిల!!

ఏదీ కొన్నా 50 రూపాయలు పైమాటే

కటకటలాడుతున్న పేద, మధ్యతరగతి

విశాలాంధ్ర - సోంపేట : గత కొన్నాళ్లుగా పేద, మధ్యతరగతి వారు కూరగాయలతో భోజనం చేయాలంటే ఎంతో కష్టంగా మారింది. కూరగాయల ధరలు కొండెక్కడంతో కొనుగోలు చేసే సామర్థ్యం లేక ఈ పరిస్థితిని చూసి విలవిలలాడుతున్నారు. ప్రతినిత్యం భోజనంలో భాగమైన కూరగాయలు, పప్పులు ధరలు సామాన్యులు భరించలేని విధంగా పైకి ఎగబాకడంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది. ఒక్క సోంపేటే కాకుండా దాదాపు అన్ని ప్రాంతాల్లోను కూరగాయల పరిస్థితి ఇలాగే ఉంది. మార్కెట్‌లో లభిస్తున్న వంకాయలు, బంగాళాదుంపలు, కాకరకాయలు, గోరుచిక్కుడు, హరిశ్చంద్రకాయలు, బరబటీలు, దొండ కాయలు, బీరకాయలు, పొటల్స్, అంగారకాయలు, కేరట్ ఇలా ఏది చూసినా కిలో ధర 50 రూపాయలు పైగా ఎగబాకడం సామాన్య ప్రజలకు చాలా భారంగా మారింది. ఈ దయనీయ పరిస్థితిని తట్టుకోలేక పేదలు చాలా కుటుంబాల్లో పచ్చడి మెతుకులకే పరిమితమవుతున్నారంటే అతిశయోక్తి కాదు. ఈ పరిస్థితి పట్ల ప్రతి చోట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చాలా మంది రాజకీయ కోణంలో ఆలోచిస్తూ రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే నిత్యావసర ధరలు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శలు చేస్తున్నారు. కూరగాయల వ్యాపారులు మాత్రం ఈ పరిస్థితిపై వర్షాలు లేక ఉత్పత్తులు తగ్గి ధరలు పెంచారంటూ చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికి ఈ పరిస్థితి గతం కన్నా చాలా భిన్నంగా ఉండడంతో పేదలు మాత్రం కూరగాయలు ఎలా కొనాలో ఏమి తినాలో అర్థం కాని పరిస్థితిలో అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇదిలా ఉండగా అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. కూరగాయల పరిస్థితి ఇలా ఉండగా మహారాష్ట్ర నుంచి వచ్చే ఉల్లి, వెస్ట్ బెంగాల్ నుంచి వచ్చే అలుగడ్డల ధరలు కూడా ఆకాశానికి ఎగబాకాయి. ఈ రెండు రకాలు కిలో 50 రూపాయలు దాటడం సామాన్యులకు పెను భారంగా మారింది. మార్కెట్‌లో ధరలు పెరుగుతున్నా జిల్లాలో ఎక్కడా ధరలు నియంత్రణపై అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రతి కూరలో ఉపయోగించే టమాట ధర 60 నుంచి 80 రూపాయలు పలకడం విడ్డూరంగా ఉందంటూ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. కూరగాయల ఉత్పత్తిదారులు విక్రయిస్తున్న రేట్లు హోల్‌సేల్ వ్యాపారులు రిటైలర్లకు విక్రయించే ధరలు, రిటైలర్లు ప్రజలకు విక్రయించే ధరలను పరిశీలించి మోసం ఎక్కడైనా జరుగుతుందా లేదా వాస్తవ ధరలు ఇలాగే ఉన్నాయా? అన్న విషయాలను అన్వేషించాల్సిన అధికార యంత్రాంగం మొద్దునిద్రలో ఉందంటూ పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మార్కెట్‌లో కూరగాయల ధరలపై సమీక్షించి పేదలకు తృప్తిగా నాలుగు ముద్దల భోజనం కడుపుకు వెళ్లేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ ప్రజలు పేర్కొంటున్నారు.

కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

మంత్రి అచ్చెన్నను కలిసిన న్యాయవాదులు

విశాలాంధ్ర - నందిగాం : నూతన కోర్టు భవనాల నిర్మాణానికి అవసరమైన పరిపాలన అనుమతితోపాటు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను టెక్కలి న్యాయవాదులు కోరారు. టెక్కలిలో కోర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దివ్య వివేకానంద కార్యదర్శి ఎస్ దివాకర్, సీనియర్ న్యాయవాదులు వెనకన అజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, పశు సంవర్ధక పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కలిసి కలిసి మెమొరండం ఇచ్చారు.

రాష్ట్ర ఆడిటర్ ఉపాధ్యక్షులుగా బుడుమూరు

విశాలాంధ్ర - ఆమదాలవలస : రాష్ట్ర ఆడిటర్స్ అసోసియేషన్ ఉపా ధ్యక్షులు గా బుడుమూరు శ్రీనివాస రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రా ష్ట్రం లో నూతనంగా ఏర్పడిన రాష్ట్ర అసోసియేషన్ నూతన కార్య వర్గ ఎన్నిక అనంతపురంలో జరి గింది. ఏపీ టాక్స్ ప్రాక్టీషనర్స్ కన్స ల్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్య వర్గం ఆదివారం పోలీస్ వెల్ఫేర్ ఫంక్షన్ హాల్ అనంతపురంలో ప్రమాణస్వీ కారం జరుగుతుంది. రాష్ట్ర అధ్య క్షులుగా దామన్నర్ల శ్రీనివాస్ గుంటూ రు, ఉపాధ్యక్షులుగా బుడుమూరు శ్రీనివాసరావు ఆమదాలవలస శ్రీకా కుళం జిల్లా, అలాగే కార్యదర్శిగా కె.వి కోటేశ్వరరావు ఏలూరు ట్రెజరర్ గా శ్రీనివాసులు రెడ్డి అనంతపురం అ లాగే జాయింట్ సెక్రటరీగా ఆదినా రాయణ రెడ్డి ఒంగోలు. ఈసీ మెంబర్ టీవీ శ్యాం సుందర్ శ్రీకాకుళం కి ఎన్ని క జరిగింది. ఎంపిక పట్ల పట్టణంలోని పలువురు నాయకులు అభినందన లు తెలి పారు. రోటరీ, స్వచ్ఛంద, వ్యాపార సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

పలాస శివారు భూములకు సాగునీరందించండి!

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - నరసన్నపేట : గత ఐదేళ్ళ వైసిపి పాలనలో పలాస నియోజకవర్గానికి చెందిన రైతులు సాగునీరు అందక నరకం అనుభవించారని, ఈ ఖరీఫ్ సీజన్‌లో ముందుగా పలాస నియోజకవర్గానికి సాగునీరు అందిస్తే, రైతుల రుణం తీర్చుకున్నట్లవుతుందని పలాస ఎమ్మెల్యే, గౌతు శిరీష అన్నారు. ఆదివారం స్థానిక ఎంపిడివో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా వంశధార అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత 2023-24సంవత్సరంలో రైతులు కంట కన్నీరు తప్పా ఇంకేమి లేదని, ముఖ్యంగా వజ్రపుకొత్తూరు మండలానికైతా ఒక్క సెంటు భూమికి నీరు అందలేదన్నారు. ఈ విషయమై గత పాలకులు ఎన్నో కారణాలు చెప్పారన్నారు. 2014-2019వ సంవత్సరంలో ఎమ్మెల్యేగా వున్న గౌతు శ్యామసుందర శివాజీ పలాస నియోజకవర్గానికి సాగునీరు అందించగా లేనిది, వైసిపి హాయాంలొ రాష్ట్ర మంత్రిగా వున్న సీదిరి అప్పలరాజు ఎందుకు సాగునీరు అందించలేదని ప్రశ్నించామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, కింజరాపు అచ్చెన్నాయుడు గత ఐదేళ్ళలో అన్యాయానికి గురైన పలాసకు నీరు అందించకల్గితే, రైతులతో పాటు నేను కూడా జిల్లా పెద్దలకు, మంత్రికి రుణపడి ఉంటామన్నారు. అలాగే మైనర్ ఇరిగేషన్‌పై దృష్టి సారించాలని, ఉపాధి హామీ నిధులతో జిల్లా కలెక్టర్ సహకారం అందించి, ప్రజలకు, రైతులకు మేలు చేయాలని శిరీష కోరారు.

ఎంఈఓ కుటుంబానికి వైసీపీ నాయకులు పరామర్శ

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం తలతంపర పంచాయతీ మజ్జిపుట్టుగ గ్రామంలో నివాసం ఉంటున్నకవిటీ ఎంఈఓ ధనుంజయ మజ్జి కుటుంబాన్ని కంచిలి వైకాపా నాయకులు ఆదివారం పరామర్శించారు. ధనుంజయ తల్లి సీతారాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, వజ్జ మృత్యుంజయం, కొనపల సురేష్, జగబందు దొళాయి, బృందావన్‌సాహు, తదితరులు ఎంఈఓ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

కూటమి నాయకులకు పాలాభిషేకం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : మేఘవరం సచివాలయం వద్ద ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు, ప్రధాని శ్రీ నరేంద్ర మోడి, ఉప ముఖ్య మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి వర్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి వర్యులు కింజరాపు అచ్చెన్నాయుడులకు మేఘవరం పంచాయతి తెలుగుదేశం పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు, మాజీ వైస్ ఎంపిపి సూరాడ భీమారావు, మాజీ సర్పంచ్ లు పరపటి కళావతి రాజశేఖర్ రెడ్డి, వంక సోమేశ్వరరావు, మండల తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి దీర్ఘాశి జయరామ్ రెడ్డి, నందుపల్లి రామారావు, యంపల్ల జోగారావు పరపటి వినోద్ కుమార్, గిన్ని జిన్నారెడ్డి, ఎంపల్ల చెంచయ్య, శిరిగిడి కొండలరావు, దీర్ఘాశి సురేష్ సూరాడ ధనరాజు, భైపల్లి కుమారస్వామి, చోడిపిల్లి.చెంచయ్య, గుంటు రామారావు, కొండ భాస్కరరావు, పనపాన జోగారావు గుంటముక్కల భీమారావు, గుంటూ. రమేష్, నందూపిల్లి పున్నయ్య, బొంగు నగేశ్, యువకులు, మహిళలు, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్ దంపతులకు ఘన సత్కారం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బెజ్జి పుట్టుగ చక్ర పెరుమాళ్ళ స్వామివారి ఆలయం వద్ద ఆలయ ధర్మకర్త పొందల కృష్ణారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, నీలోత్పల దంపతులకు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశోక్ దంపతులను ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే శ్రీవాణి గాన కళా సమితి ఆధ్వర్యంలో 12 గంటల పాటు అఖండ నామ సంకీర్తన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆలయ ధర్మకర్త పొందల కుమారి కృష్ణారావు దంపతులు తోపాటు గ్రామస్తులు పి నారాయణమూర్తి, బి జగన్నాథం, పి ప్రసాద్,పి శ్రీనివాసరావు, పి మనోజ్, బి శంకర్ ఎమ్మెల్యే అశోక్ నీలోత్పల దంపతులకు శాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన, బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎన్ఈఆర్‌ను కలిసిన దివ్యాంగుల జేఏసీ

విశాలాంధ్ర - రణస్థలం : దివ్యాంగుల జేఏసీ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యేగా గెలుపొంది మొట్ట మొదటిసారిగా స్వగ్రామానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు నడుకుది ఈశ్వరరావుకి దివ్యాంగుల సమాఖ్య తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ దుస్సాలువతో సత్కరించారు. దివ్యాంగులు పడుతున్నటువంటి కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టిలో పెడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శీల సురేష్ కుమార్, మంత్రి ఏసు బాబు, కందివలస అప్పన్న, జ్యోతి రమేషు, సూర్యనారాయణ, మహాలక్ష్మి, ధనలక్ష్మి, నాజాన సురేష్, పైడి నాయుడు, అసలయ్య పాల్గొన్నారు.

ఏపీ ఈఏపీ సెట్ కౌన్సెలింగ్ నేటి నుంచి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఇంజనీరింగ్ కోర్సుల్లో ఎంపీసీ స్ట్రీమ్లో ప్రవేశానికి ఏపీ ఈఏపీ సెట్-2024 కౌన్సెలింగ్ ఆన్లైన్లో సోమవారం ప్రారం భమవుతుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం) ఇన్ఛార్జి ప్రిన్సిపాల్, హెల్ప్ లైన్ కేంద్రం కోఆర్డినేటర్ జి.దామోదరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని, ఓసీ, బీసీ విద్యార్థులు 1200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 600 రూపాయలు ప్రాసెసింగ్ ఫీజును చెల్లించాలన్నారు. 4 నుంచి 10వ తేదీ వరకు సర్టిఫికేట్ల పరిశీలన ఆన్లైన్లోనే జరుగుతుందన్నారు. 8 నుంచి 12వ తేదీలోగా విద్యార్థులు కళాశాలలు, కోర్సుల ఎంపికకు ఆప్షన్లను నమోదు చేసుకోవాలన్నారు. 13న ఆప్షన్ల నమోదులో మార్పులు చేర్పులు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 16న సీట్ల కేటాయింపు వివరాలు సెట్ కన్వీనర్ ప్రకటిస్తారని చెప్పారు. 17 నుంచి 22వ తేదీలోగా సీటు పొందిన కళాశాలలో విద్యార్థులు రిపోర్ట్ చేయాలన్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆన్లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు, సందేహాలు ఉన్నా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని సహాయ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కవిటి : నియోజకవర్గంలోని అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్య పుట్టుగలో ఎమ్మెల్యే అశోక్‌ను సిపిఐ నాయకురాలు, అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కార్యదర్శి పుక్కల్ల అరేలమ్మ ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి అనంతరం వినతి పత్రం అందజేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరిస్తానని ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ కంపెనీ ఆస్తులను పెద్దమొత్తంలో అటాచ్మెంట్ చేయించటం, మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా ఇప్పించటంతో పాటు ఎన్నోరకాలుగా ఆదుకున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు చెల్లించడంతోపాటు అన్ని సమస్యలను ఆరు మాసాలలో పరిష్కరిస్తామని చెప్పి మోసగించారని 20 వేల రూపాయల లోపు వున్నవారికి కొంత డబ్బు చెల్లించి మమ అనిపించారని అన్నారు. అగ్రిగోల్డ్ లో వున్నటువంటి సుమారు పదిన్నర లక్షల కుటుంబాలకు 3080 కోట్లు రావల్సి వున్నదని కంపెనీకి వున్న వేలాది కోట్ల ఆస్తులు జప్తు చేసి వుండటమే కాక మరికొన్ని వేలకోట్లు బినామీ ఆస్తులుగా యాజమాన్యం చేతిలో వున్నవని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.గిరిబాబు, పి.వెంకట రావు, ఇ.భాస్కరావు, లక్ష్మీనారాయణ, జి బాలకృష్ణ, ఎస్.సురేష్, జయలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కళింగపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నా...!

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మండలంలోని కళింగపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఆదివారం కళింగపట్నం గ్రామస్తులు ఎమ్మెల్యే గొండు శంకర్ ను గ్రామానికి పొట్నూరు కృష్ణమూర్తి, తాళ్లూరు ప్రసాద్ మాస్టారు, పొట్నూరు వైకుంఠరావు, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ మందుల అన్నాజీరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా కలిసి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు. తాలింఖానా, గరిడి, శాములతో అడుగడుగునా పూలమాలలు, మంగళ హారతులతో తమ అభిమాన నాయకుడిని ఆదరించి మహిళలు గొండు శంకర్ నుదుటన తిలకాలు దిద్దారు. ముందుగా స్థానిక అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మదీనాబాబా దర్గాకు తీసుకువెళ్లి ఇమాములతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మదీనా బాబాకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ జై టిడిపి జై జై శంకరన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సభా ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే గొండు శంకర్ కు శాలువలు, పూలమాలలతో సన్మానం చేశారు. గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో కనీస మూలిక సదుపాయాలు కూడా నోచుకోలేక పోయిందన్నారు. కళింగపట్నంలో సమస్యలను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో కృషి చేస్తానని శంకరన్న గ్రామస్తులకు హామీని ఇచ్చారు.

పవన్ కళ్యాణ్ కృషితోనే కూటమి ఏర్పాటు



విశాలాంధ్ర - పలాస : 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పాటుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన కృషి ఎనలేనిదని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. ఆదివారం పలాస రైల్వే ఇన్స్టిట్యూట్ లో జనసేన నాయకులు అట్టాడ వాసు ఆధ్వర్యంలో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి బలంతో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు 3.50 లక్షలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష 40 వేలు పైబడి మెజారిటీతో గెలుపొందారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో మంత్రులుగా ఉండడంతో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఐక్యమంగా విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే జనసేన, టిడిపి, బిజెపి నాయకులు కలిసి కట్టుగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించాలన్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పదవి బాధ్యతగా భావిస్తూ ప్రజలకు సేవలు అందించేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నరన్నారు. ఖరీఫ్ కాలంలో పంట భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. అనంతరం ఆయనకు కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.నాగరాజు, డొక్కరి శంకర్, టంకాల రవి శంకర్ గుప్తా, సప్ప నవీన్, జనసేన నాయకులు దేవా, అశోక్, రాము, కేదార్, మోహన్, కార్తిక్, చిన్ని, చైతన్య, పృథ్వి, సంతోష్, గోపాలరావు, నీలకంఠం, సందీప్, గీతా గణపతి, ఈశ్వరరావు, తేజ, రాజు, మిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) అధ్యక్షునిగా నేతాజీ

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ (ఎలక్ట్రానిక్ మీడియా) అధ్యక్షునిగా చెరుకుపల్లి నాగార్జున ఆలియాస్ నేతాజీ, కార్యదర్శిగా సంపతిరావు జయంత్, కోశాధికారిగా జగన్‌లు ఎన్నికయ్యారు. ఆదివారం కాశీబుగ్గ ఉన్నత పాఠశాల ఆవరణలో సార్వత్రిక ఎన్నికలకు తలదన్నే విధంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన కింజరాపు కృష్ణారావు పై నేతాజీ గెలుపొందారు. అలాగే కార్యదర్శిగా పోటీ చేసిన గుంట సుభాష్ చంద్రబోస్ పై జయంత్ విజయం సాధించారు. కోశాధికారిగా జగన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో కూడా నేతాజీ అధ్యక్షునిగా వ్యవహరించడం ఈ పర్యాయం విజయం సాధించడం విశేషం. 45 మంది సభ్యులున్న ఎలక్ట్రానిక్ మీడియాలో 2024 సంవత్సరంలో జరిగిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యాదర్శుల ఎన్నికలు పారదర్శకంగా జరిగాయి.ఎన్నికల పరిశీలకులు రాజేంద్రప్రసాద్ సురో, గంగు శ్రీను, కుందు కృష్ణ, కొంచాడ రవి శంకర్, రత్నాల రమేష్, సిరిపురం సంతోష్, ఏ కిశోర్, మోస కుమార స్వామి, తులసీరావు లు వ్యవహరించారు. 45 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం కు యూనియన్ సభ్యులు, ఎన్నికల కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. అలాగే నూతన కార్యవర్గమునకు పలాస కాశీబుగ్గ ప్రింట్ మీడియా జర్నలిస్టులు డి. మహరణ, సిహెచ్ జగదీష్, అంది రామకృష్ణ, హరి, రమణ, నారాయణ, నానీ తదితరులు అభినందనలు తెలిపారు.

సమాజం సేవలో ఉపాధ్యాయుని పాత్ర అజేయం

విశాలాంధ్ర - పొందూరు : సమాజంసేవలో ఉపాధ్యాయుని పాత్ర అజెయమని పొందూరు మండల విద్యా శాఖాధికారులు పివి రామ రాజు, పట్నం రాజారావులు అన్నారు.సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలందించే అవకాశం ఉపాధ్యాయులకే ఉందన్నారు. స్థానిక పట్టుశాలి కళ్యాణ మండపంలో జరిగిన కూన గోపాలం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కూన గోపాలం చేసిన సేవలను కొనియాడారు. అందరితోను సరదాగా ఉంటూ పిల్లల తో మమేకమై బోధన సాగించే వారని తెలిపారు. కార్యక్రమంలో లైదాం సర్పంచి గొర్లె అనంత రామకృష్ణ, పొందూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాడాన సునీల్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న, ఎపిటిఎఫ్ బాధ్యులు మొగదాల రమణారావు, అల్లంశెట్టి రవి, లైదాం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రథాయాత్రకు ఎమ్మెల్యే శిరీషకు ఆహ్వానం

విశాలాంధ్ర - సోంపేట/పలాస : త్వరలో సోంపేటలో జరగనున్న జగన్నాథస్వామి రథాయాత్రకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను ఆదివారం ఆహ్వానించారు. రథాయాత్ర కమిటీ సభ్యులు పలాసలో గల గౌతు శిరీష ఇంటికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు.

కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగం అపహాస్యం

జిల్లా బీజేపీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వర రావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కాంగ్రెస్ హయాంలో రాజ్యాంగం అపహాస్యం జరిగిందని, మోడీ ప్రభుత్వ హయాంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడుస్తుందని, చూద్దాం రాజ్యాంగం పట్ల కాంగ్రెస్ చేస్తున్న రాద్ధాంతం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది దేశంలో కాంగ్రెస్, 'ఇండి' కూటమి నేతలు తీరు అని శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి పగ్గాలు చేపట్టి వికసిత భారత్ సంకల్ప దిశగా ప్రభుత్వం దూసుకు పోతుంటే ఓర్వలేక రాహుల్ గాంధీ టీమ్ రాజ్యాంగ ప్రతులు చేత బట్టి బిజెపి ప్రభుత్వంపై ఇంకా అసత్య ప్రచారం చేయాలని చూస్తుందని, కానీ ప్రజలు చాలా విజ్ఞులు వారి మదిలో కాంగ్రెస్ హయాంలో 21 నెలలు పాటు దేశంలో చీకటి దినాలు ఇంకా మెదలాడుతున్నాయన్నారు. ఎమర్జెన్సీ విధించిన అప్పటి ఇందిరమ్మ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఎలా హరించిందో ప్రజలు మర్చిపోలేదని తెలిపారు. ఇందిరాగాంధీ తన పదవి పోతుందని 1975 జూన్ 25 న అప్పటి రాష్ట్రపతితో బలవంతంగా ఆర్డినెన్సు మీద సంతకం చేయించి జూన్ 26 న ఎమర్జెన్సీ విందించిన అంశాన్ని మంత్రి మండలికి ఆమె పంపారని, దీనిని బట్టి ఎవరు రాజ్యాంగాన్ని తుంగ లో తొక్కారు రాహుల్ అంటూ ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు(2014) కాంగ్రెస్ హయాంలో 74 సార్లు రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా సవరించింది ఎవరు రాహుల్ జి అని బిర్లంగి ప్రశ్నించారు. ఆర్టికల్ 356 ను నేటికీ 90 సార్లు రాష్ట్రాల పై ప్రయోగించి వారి అధికారాలు లాక్కున్నది కాంగ్రెస్ కాదా అని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రధాన మంత్రి. రాష్ట్ర పతి మినహా రాజ్యాంగ బద్ధ సంస్థలు అన్నీ నిర్వీర్యం చేసింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. మీడియా గొంతు నొక్కారు, న్యాయవ్యవస్థ అధికారాలు హరించారు. మీ పై ఫిర్యాదులు స్వీకరించకూడదు అని హుకూం జారీ చేసింది ఎవరన్నారు. పార్లమెంటు లో సభ్యులకు విలువ లేని విధంగా చర్యలు తీసుకున్నారు ఎవరు మీ నాయనమ్మ ఇందిరమ్మ కాదా రాహుల్ జీ అని ప్రశ్నించారు. విపక్షనేతలు అయిన వాజ్ పేయి, ఎల్.కే అద్వానీ లాంటి ఎందరో నేతలను జైల్లో పెట్టిన దౌర్భాగ్య పరిపాలన ఎవరి హయాంలో జరిగింది రాహుల్ జి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవి, బాబ్జీ, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధీ, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ పార నంది విజయకుమార్, భవన నిర్మాణ కార్మికుల సెల్ జిల్లా కన్వీనర్ గురుగుబెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

మఠం భూములకు రక్షణ కల్పించాలి : పీఠాధిపతి మహంతి లక్ష్మీధర దాస్



విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస మండలం మాసా హెబ్ పేట మధుర తోటాడ రెవెన్యూ పరిధిలో ఉన్న బావాజి మఠంభూములకు రక్షణ కల్పించాలని పీఠాధిపతి మహంతి లక్ష్మీధరదాస్ బావాజీ రెవె న్యూ అధికారులను కోరారు. తోటాడ సర్వేనెంబర్ 121 లో బావా జీ మఠా నికి మిగిలి ఉన్న భూమిని రాజకీయ నాయకులు అండదండ లతో కొందరు అక్రమార్కులు దౌర్జ న్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయ త్నాలు చేస్తున్నా రని తెలిపారు. మఠం భూములను కౌలు పేరుతో తీసుకొని రెవెన్యూ రికా ర్డులు మార్పు చేసి కొందరు సొంతం చేసుకున్నారని రెవెన్యూ అధి కారుల కు వివరించారు. ప్రస్తుతం మిగిలి ఉ న్న భూమిని అన్యాక్రాంతం చేసు కోవ డానికి రకరకాలుగా ప్రయత్నాలు చే స్తున్నారని ఆవేదన చెందారు. బలగ ప్రాంతంలో ఉన్న బావాజీ మఠానికి కొన్నేళ్ల పాటు కౌలుకు తీసుకున్న సదరు వ్యక్తులు కౌలు సక్రమంగా చెల్లిస్తూ వచ్చేవారని పేర్కొన్నారు. కౌలు చట్టానికి అనుగుణంగా 12 ఏళ్ల క్రితం బావాజీ మఠం పీఠాధిపతుల తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు మఠానికి మిగిలిన 10 ఎకరాలు భూ మిలో సుమారు 6 ఎకరాలు కొందరు ఆక్రమణదారులు రైతుల ముసుగు లో దౌర్జన్యంగా ఆక్రమించి రెవెన్యూ రికార్డుల్లో సర్వే నంబర్లు మార్పులు చేసి క్రయవిక్రయాలు చేశారని తెలి పారు. మిగతా నాలుగు ఎకరాల భూమిని కూడా సొంతం చేసుకోవ దానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నా రని రెవిన్యూ అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.భూ మాఫియా ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని రెవిన్యూ అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆగడాలను అరికట్టా ల్సిన అధికార యంత్రం పటిష్ట చర్యలు చేపట్టకపోతే భూముల అన్యా క్రాంతమవుతాయని వివ రించారు. ఇప్పటికే రాజకీయ రంగు కులుముకొని గత కొంతకాలంగా కవులు కూడా ఇవ్వకపోవడంతో జీవనం అస్తవ్యస్తమవుతుందని వాపోయారు. ప్రస్తుతం మఠంలో ఉన్న జగన్నాథ స్వామి ఆలయానికి ధూప దీప నైవేద్యాలకు, బావాజీ వారసుల జీవనాధారానికి మిగిలిన భూమిని కాపాడాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజీ : 3
సోమవారం 1, జులై 2024

శ్రీరాముని దర్శించుకున్న బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : శ్రీరామ మందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ ఆలయమును నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి దర్శించుకున్నారు. ఆదివారం పూడివానిపేటలో జరిగిన ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు ఆహ్వానమేరకు కార్యక్రమం కు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు అభిమానులు శ్రేయోభిలాషులు పలువురు పాల్గొన్నారు.

కుక్కను కొడితే లక్షలు వస్తాయి...- ఆపరేషన్ డాగ్స్‌లో స్వాహా

- విజిలెన్స్ తనిఖీ నిర్వహించాలి

విశాలాంధ్ర–ఆమదాలవలస: కుక్కను కొడితే లక్షలు వస్తాయని పెద్దల మాటను తూచా తప్పకుండా ఆమదాలవలస పురపాలక సంఘ అధికారులు చేపట్టారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని పలు ఫిర్యాదులు అన్ని వార్డుల నుంచి మున్సిపాలిటీకి అందాయి. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా కుక్కల బెడద నుంచి రక్షించాలంటూ స్వచ్ఛంద సంస్థలు కోరాయి. చిన్న పిల్లలను కుక్కలు చంపేసాయి అన్న వార్తల కూడా వెలుగులోకి వచ్చాయి. కుక్కలు బెడద నుంచి చిన్నారులను సంరక్షించాల్సిన బాధ్యతలను సంబం ధిత మున్సిపల్ అధికారులు చూడవలసి ఉంది. ఆపరేషన్ డాగ్ పేరుతో స్వాహా కు మున్సిపల్ అధికారులు తెర లేపారు. ఈ నెపంతోనే పట్టణం లోని కుక్కలకు వేరే ప్రాంతానికి తీసు కువెళ్లి అక్కడ ఆపరేషన్ చేసి మెలకువ వచ్చిన తరువాత తిరిగి ఏ ప్రాంతం నుంచి తెచ్చారో అక్కడే విడిచి పెట్టాలని అందుకు సంబంధించి 15 నుం చి 1800 రూపాయలు వరకు ఖర్చు చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలిసింది. జనవరి ఫిబ్రవరి నెలల్లో(ఆపరేషన్ డాగ్) కుక్కలకు ఆపరేషన్ చేసే ప్రక్రియ ప్రారంభించారు. స్నేహ సంస్థ ద్వారా కొన్నింటిని ఆ పరేషన్ చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ ఎక్కడికక్కడ కుక్కల స్వైర విహారం స్పష్టంగా కనిపిస్తుంది. వందలాది కుక్కలు పట్టణంలో ఉన్న ప్పటికీ ఒక్కో కుక్కకు 1800 రూపా యలకు చెల్లించేందుకు స్నేహ సంస్థ కు ఒప్పందం కుదుర్చుకున్నారు. పాలకవర్గం లేకపోవడంతో మున్సి పాలిటీలో విచ్చలవిడిగా అక్రమాలు చోటు చేసుకుంటున్న అన్న వాదన ఉంది. వారు 196 కుక్కలకు ఆపరే షన్ చేసి తిరిగి ఈ ప్రాంతంలో విడిచి పెట్టినట్లు అందుకు సంబంధించి మొ త్తం బిల్లులను చెల్లించారు. ఇక్కడే అసలు లాలూచీ మొదలైంది. పాత కమిషనర్ హయాంలో శానిటేషన్ అధికారులు కలిసి సుమారు మూడు న్నర లక్షల రూపాయలు దారి మళ్లిం చినట్లు తెలిసింది. నిజానికి ఆపరేషన్ డాగ్ కార్యక్రమం మొదలుపెడితే ఆ కుక్కల చెవికి ట్యాగ్ చేయవలసి ఉం ది. పట్టణంలో ఏ ఒక్క ప్రాంతంలో చూసిన అటువంటి ఐడి ట్యాగ్ ఉన్న ఒక్క కుక్క కనిపించదు. సేవా సంస్థల పేరు చెప్పి ప్రజాధనం దుర్వినియోగం చేశారన్న విమర్శలువినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో చేయని పనులు చేసినట్లు రూపకల్పన చేసి తప్పుడు బిల్లులతో ప్రజాధనాన్ని లూటీ చేశా రని విమర్శలు వినిపిస్తున్నాయి. 2014- 19 సంవత్సరంలో మున్సిప ల్ అధికారులు అక్రమాలకు పాల్పడ్డా రని 2019లో వచ్చిన వైసీపీ ప్రభు త్వం నలుగురు అధికారులపై విజి లెన్స్ ఎంక్వయిరీ నిర్వహించారు. ఇందులో అప్పటి కమిషనర్ ఏ విధ మైన నిబంధనలు పాటించని ఇల్లుకు ప్లాన్ అప్రూవల్ అందించారని అడ్మి నిస్ట్రేటివ్ విభాగానికి విజిలెన్స్ అధి కారులు తెలపడంతో అతనికి రెండు ఇంక్రి మెంట్లు కట్టయ్యాయి. అలాగే మరో అధికారికి ఏడాదికి 7,500 ఫోన్ బిల్ ఉపయోగించాల్సి ఉన్నప్పటికీ 2000 రూపాయలు అదనంగా విని యోగించారని నోటి సంధించారు. వెంటనే అధికారి తన పీఎఫ్ ఖాతాలో ని 2000 ప్రభుత్వ ఖాతాకు జమ చేసుకొని మిగిలిన మొత్తాన్ని తన కందించాలని లికిత పూర్వక దర ఖాస్తు అందించారు. అభివృద్ధి పేరు తో ఇప్పటివరకు జరిగిన పనులు పైన, పైపులైన్లు నిర్వహణ పేరుతో జరుగుతున్న నిధులు దుర్వినియో గం పైన ప్రత్యేక అధికారి కనీసం చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. జిల్లా పరిషత్ సీఈఓ ను ఇక్కడ ప్రత్యేక అధికారిగా నియ మించి నప్పటి కీ జాయినింగ్ రోజు నాడు మినహా ఇప్పటివరకు ఆయన జాడ లేదు. ఇప్పుడు కూడా మున్సిపాలిటీ లో జరుగుతున్న అక్రమాలపై విజిలె న్స్ ఎంక్వయిరీ చేపట్టి దోషులను శిక్షించి ప్రజాధనం కాపాడాల్సిన అవ సరం అటు పాలకులు ఇటు ఉన్నతా ధికారులపై ఉంది.

పలాస జనసేనలో గ్రూపుల గోల

గ్లాస్ మూడు ముక్కలు..!

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గంలో జనసేన పార్టీ పైకి గంభీరంగా కనిపిస్తున్న, పార్టీలో గ్రూపులో గోల మొదలై గ్లాస్ మూడు ముక్కలయిందని కొంతమంది జన సైనికులే వాపోతున్నారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పార్టీ ప్రారంభించిన నాటినుండి ఆయనపై అభిమానం ఉన్న యువత జనసేన వైపు ఆకర్షితులయ్యారు. జిల్లాలో పలాస నియోజవర్గంలోనే జనసేన పార్టీ బలంగా తయారయింది. 2019 ఎన్నికల్లో పలాస నియోజవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పలాస కాశీబుగ్గ మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రావు పరాజయం పొందినప్పటికీ జనసేన ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఎక్కడ ఆపలేదు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపులకు జనసైనికులు ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. అనేక ఉద్యమాలు చేపట్టారు. ఒకానొక దశలో జనసేన నియోజవర్గంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించింది. జనసేనలో పలాస నియోజకవర్గ ఇన్చార్జిగా దుర్గారావు నియామకం జరిగిన తర్వాతే ఆ పార్టీలో గ్రూపులో గోల ప్రారంభమైనట్లు ప్రచారం జరుగుతుంది. అంతకుముందు పలాస నియోజవర్గానికి సంబంధించి విశ్రాంత ఎస్ఐ కోన కృష్ణారావు, హరీష్ కుమార్ శ్రీకాంత్ లు పార్టీ బలోపేతానికి కృషి చేసినా, వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించలేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 2024 ఎన్నికలు రావడం రాష్ట్రంలో టిడిపి జనసేన బీజేపీ కూటమిగా పోటీ చేయడం భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం జరిగిపోయింది. అయితే పలాస నియోజకవర్గం టిడిపి అభ్యర్థి గౌతు శిరీష విజయానికి జన సైనికులు ప్రధాన భూమిక పోషించారని చెప్పడంలో అతిశయోక్తి ఏమీ లేదు. పలాస నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే గా గౌతు శిరీష ఉన్నప్పటికీ ఈ నియోజకవర్గాన్ని జనసేన కంచుకోటగా మార్చేందుకు ఒక వర్గం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్టుగా ఎమ్మెల్యే గౌతు శిరీష కార్యక్రమాలతో సంబంధం లేకుండా జనసేన పార్టీ నిర్మాణం, అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యాలతో చాప కింద నీరులా కొంతమంది జనసేన నాయకులు పనిచేస్తున్నారు. నియోజకవర్గంలో మరో జనసేన వర్గం నాయకులు తెలుగుదేశం పార్టీ జెండా నీడలో అధికార సౌకర్యాలు అనుభవించాలని తహతలాడుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా నియోజకవర్గంలో ప్రధాన సామాజిక వర్గం పేరుతో మరో గ్రూపు తెరపైకి వచ్చింది. ఈ మూడు గ్రూపులు జనసేన పేరుతో వేర్వేరు కార్యక్రమాలు చేపడుతుండడంతో జన సైనికులు తలలు పట్టుకుంటున్నారు. ఈ పరిణామాలన్నీ పరిశీలిస్తున్న జన సైనికులు పలాస నియోజకవర్గంలో జనసేన పార్టీ పటిష్టత కు పనిచేసే నాయకత్వమే ఈ నియోజకవర్గంలో అసలైన నాయకత్వమని చెబుతున్నారు.

మంత్రి అచ్చెన్న చొరవతో ట్యాంకర్లతో మంచినీరు సరఫరా

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో మేజర్ పంచాయతీ గొల్ల వీధిలో అమ్మవారి పండుగలు జరుగుతున్న నేపథ్యంలో మంచినీటి సమస్యతో గొల్లవీధి ప్రజలకు ఇబ్బంది పడుతున్నట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకురాగా, విషయం తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి గొల్ల వీధిలో ప్రతి ఇంటికి ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా చేయాలని ఆదేశించారు. దీంతో ఆ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉగాది శేషగిరిరావు, కోళ్ల లవకుమార్, మామిడి రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళ మృతి

విశాలాంధ్ర - టెక్కలి: మండలం తొలిసూరుపల్లి గ్రామంలో ఓ మహిళ గోన సరోజిని పాముకాటుకు గురైంది. రాత్రి నిద్రలో ఉన్న సమయంలో పాము కరవడంతో వెంటనే స్థానిక టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో ఆమెను శ్రీకాకుళం జిల్లా హాస్పిటల్ తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నేడు జలుమూరు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు వాన గోపి అధ్యక్షతన సోమవారం జరుగుతుందని ఇన్చార్జి మండల అధికారి పి ఉమామహేశ్వర తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధితో పాటు అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన సూచించారు.

కేజీబీవీ పాఠశాలకు త్రాగునీరు సరఫరా చేసిన సర్పంచ్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంత బొమ్మాళిలో గల కస్తూరిబా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు ఆదివారం సంత బొమ్మాళి మేజర్ పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు ఆధ్వర్యంలో సరఫరా చేశారు. గత కొద్దిరోజులు గత కొద్ది రోజులుగా ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు త్రాగునీరుకు ఇబ్బంది పడుతుండటంతో సర్పంచ్ దృష్టికి సంబంధిత ఉపాధ్యాయుల తీసుకువెళ్లారు. దీంతో ఎంపీడీవో జి ఉమాసుందరికి తెలియజేసి వారి అనుమతితో స్థానిక పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో త్రాగునీటిన సరఫరా చేసినట్లు సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు తెలిపారు.

కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో గాంధీ

బ్రతుకు తెరువు కోసం అంటున్న రాజమండ్రి వాసి రాజేష్

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో అచ్చంగా మహాత్మాగాంధీని పోలిన వెండి కలర్ విగ్రహం (మనిషి) ఆదివారం అటుగా వెళ్తున్న వారిని ఆకర్షించింది. ఆ ముందర ఓ డబ్బా ఉంది నిన్నటి వరకు ఇక్కడ లేని గాంధీ విగ్రహం ఈ రోజు ఎలా వచ్చింది అని ఆశ్చర్యపోయారు నఖశిఖ పర్యంతం తేరిపారా చూస్తే తప్పా అది మనిషని గుర్తుంచాలేం. కొందరు దాతలు ముందర ఉన్న డబ్బా లో పది,ఇరవై రూపాయలు వేశారు దగ్గరగా వెళ్లి విశాలాంధ్ర ఆయన మాట్లాడింది ఆయన మాటల్లోనే...... .మాది రాజమండ్రి నా పేరు కే.రాజేష్ బార్యా ఇద్దరు.కుమారులు వారికి పెళ్ళిళ్ళు అయినాయి ఒక ఆడబిడ్డ ఉంది.పెళ్లి ఇంకా కాలేదు మాది నిరుపేద కుటుంబం నా కూతురు పెళ్లి కోసం ఈ వేషం అని రాజమండ్రి .గాంధీ అన్నారు వెళ్లిన చోట మూడు రోజులు ఈ వేషం ఐదు ఏళ్లగా గాంధీ వేషం..నా జీవనాధారం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - టెక్కలి : కోటబొమ్మాళి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే ఆదివారం మధ్యాహ్నం టెక్కలి మండలం రావివలస గ్రామానికి చెందిన దామోదర్ ద్విచక్రవాహనంపై శ్రీకాకుళం నుంచి టెక్కలి వైపు వస్తుండగా వెనక నుండి వచ్చిన డీసీఎం కోళ్లను తరలించే వాహనం అతని బైక్ ని ఢీకొంది. ఈ ప్రమాదంలో తాతారావు(34) అక్కడకక్కడే మృతి చెందాడు. మృతుడు టెక్కలిలో ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.